

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం డిసెంబర్ 29, 2024 www.navatelangana.com







టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల బహిరంగ సభ దృశ్యాలు







అట్టహాసంగా...

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలు ప్రారంభం

- కదం తొక్కిన ఉపాధ్యాయులు
- పదివేల మంది ఉపాధ్యాయుల మహా ప్రదర్శన
- ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రద్రర్శనలు
- ప్రత్యేక ఆకర్షణగా ఉపాధ్యా ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి పోరాటాల ఫొటో ఫీచర్

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ రంగ విద్యా విధానం బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ మహాసభలు అంగరంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా నల్లగొండ పట్టణంలో శనివారం ప్రారంభమయ్యాయి. మొదటగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుంచి రాష్ట్ర మహాసభలు జరిగే లక్ష్మీ గార్డెన్ షేక్ మహబూబ్ ప్రాంగణం ఎ స్ బలరాం వేదిక వరకు పదివేల మందితో ఉపాధ్యాయులు మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆ సంఘం నల్లగొండ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్ .అంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు పివి.విద్యాసాగర్ రెడ్డి ఎస్‌టీఎఫ్ఐ పతాకం ఆవిష్కరించారు. యూటీఎఫ్ నల్లగొండ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి. వి.బంగారయ్య టీఎస్ యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించి అమరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సభకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి అతిథులను ఆహ్వానించారు. ఈ ప్రారంభ సభ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ బహిరంగ సభలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆహ్వాన సంఘం చైర్మెన్ అలుగుబెల్లి నర్సిరెడ్డి. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, టీజీఈజేఏసీ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, ఎస్‌టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు మోతుకూరి సంయుక్త, ట్రాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నాగరాజు హాజరై ప్రసంగించారు. అనంతరం మధ్యాహ్నం ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సైదులు వక్తలను ఆహ్వానించారు. ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది అనే అంశంపై ప్రసంగించారు. ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్ విద్యలో రాజ్యాంగ విలువలు అనే అంశంపై ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రెటరీ కుమారి ఆయిషీ ఘోష్ జాతీయ విద్యా విధానం ప్రభుత్వ విద్య పై ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి ప్రసంగించారు. ఆహ్వాన సంఘం కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి వందన సమర్పణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, అధ్యక్షతన నల్ల నరసింహ సాంస్కృతిక కమిటీ కన్వీనర్ సారధ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



కదం తొక్కిన ఉపాధ్యాయులు..
పదివేల మంది ఉపాధ్యాయుల మహా ప్రదర్శన

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో మహాసభలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని పదివేలకు పైగా నల్లగొండకు చేరుకుని నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ నుంచి లక్ష్మీ గార్డెన్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఎర్రని జెండాలు, కళాకారుల పాటలు, మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక డ్రెస్ కోడ్ తో ఈ ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని లక్ష్మీ గార్డెన్ ఆవరణలో షేక్ మహబూబ్ అలీ ప్రాంగణంలో ఎస్.బలరాం వేదిక వద్ద 8 స్టాళ్లతో ప్రత్యేకంగా డ్రాయింగ్ చిత్ర ప్రదర్శనలు, టీచింగ్ ఎయిడ్స్‌ను ప్రదర్శించారు. ప్రాంగణంలో ప్రత్యేకంగా మహనీయుల చిత్రపటాలను ప్రదర్శించారు.

ప్రత్యేక ఆకర్షణగా.ఉపాధ్యా ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి పోరాటాల ఫొటో ఫీచర్

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీ ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ రంగ విద్యా విధానాన్ని కాపాడేందుకు చేసిన పోరాటాలను ఫొటో ఫీచర్ రూపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావించిన తీరును వేర్వేరుగా ఫొటోల ద్వారా ప్రదర్శించారు. ఈ మహాసభలో ప్రత్యేక ఆకర్షణగా ఫొటో ఫీచర్ నిలిచింది.















విద్యార్థినులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నాంపల్లి

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో శనివారం నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ఆశా కార్యకర్తలు లలిత, కవిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ కబడ్డీ పోటీలకు అనిల్ ఎంపిక

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేటలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ బాయ్స్ సెలక్షన్ లో వెల్మగూడెం గ్రామానికి చెందిన కే. అనిల్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల జనగాం జిల్లా లో 27 నుండి 30 వరకు జరుగు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో జిల్లా జట్టు తరుపున పాల్గొంటారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మగూడెం వ్యాయామ ఉపాధ్యాయుడు లెనిన్ బాబు తెలిపారు. శనివారం విద్యార్థిని అనిల్ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు అభినదించారు

అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై కూలిన భారీ హోర్డింగ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ లోని అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై హనుమాన్ పేట ఫ్లైఓవర్ సమీపంలో దూరాన్ని సూచించే భారీ హోర్డింగ్‌ను టిప్పర్ ఢీకొనడంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో హైదరాబాద్ వైపు నుంచి అద్దంకి వైపు వెళ్లే వాహనాలకు కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. హైవే సిబ్బంది భారీ క్రేన్ సహాయంతో హోర్డింగ్‌ను పక్కకు తొలగించారు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

మన్మోహన్‌సింగ్ ఆశయాలు చాలా గొప్పవి - ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆశయాలు చాలా గొప్పవని, ఆయన జీవితాంతం దేశం కోసం పనిచేశారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం రాత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్ఎస్పీ క్యాంపు వరకు కొవ్వత్తులతో ర్యాలి నిర్వహించి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిమాట్లాడారు. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రధాని పదవిలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని, ఆ పథకాలు నేటికి ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలుమరువలేనివన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, ధీరావత్‌స్కైలాబ్‌నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, కొమ్ము శ్రీను, పొదిల శ్రీనివాస్, వైద్యులు, న్యాయవాదులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు చివ్వెంల గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి జి .విశాల్ రాష్ట్రస్థాయి సీఎం పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి అండర్ 14 అథ్లెటిక్స్ పోటీలలో బాలుర ట్రయాథ్లిన్ (100 మీ రన్నింగ్ , షాట్పుట్, హై జంప్)లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. హనుమకొండలో ఈ నెల 31 నుంచి జనవరి 2 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి సీ ఎం కప్ పోటీలలో పాల్గొననున్నాడని పేర్కొన్నారు. విద్యార్థిని పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ జి.విద్యాసాగర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డిని రాయిని గూడెంకు చెందిన 11వ వార్డుకు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆయనతోపాటు, ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కూడా కలిసి కొద్దిసేపు మాట్లాడారు. వారిని కలిసిన వారిలో నాయకులు ఎలగబోయిన మధు యాదవ్, ఎలుగూరి వెంకటేశం, వీరయ్యగౌడ్, నంద్యాల ప్రతాపరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, బిక్షంరెడ్డి, జంగిలి సైదులు, కొప్పుల రామ్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, సింగం నరేష్, మండలి సంజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

- మున్సిపాల్టీ లలో రోడ్ల ప్యాచ్ పనులు పూర్తి చేయాలి
- జాతీయ రహదారుల పై బ్లాక్ స్పాట్‌లు గుర్తించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో అన్ని జాతీయ రహదారులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేసి, అన్ని మున్సిపాలిటీలలో రోడ్ల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం వెబెక్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల భద్రత పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత నెలలో జరిగిన సమావేశంలో జిల్లాలోని అన్ని జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ సూర్యాపేట వేణుమాధవ్ మాట్లాడుతూ పిల్లలమర్రి నుండి ఈనాడు ఆఫీస్ వరకు బ్లాక్ స్పాట్స్ గుర్తించటం జరిగిందని అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే 22 లొకేషన్స్‌లో సైన్ బోర్డ్లు, డంబెల్ స్టిక్స్ ఏర్పాటు చేయవలసి ఉంది కానీ 4 లొకేషన్స్‌లలో మాత్రమే ఏర్పాటు చేసారని మిగిలిన లొకేషన్స్‌లలో త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం బైపాస్ సర్వీస్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్, ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఖమ్మం జాతీయ రహదారి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి సూర్యాపేట ఎన్‌హెచ్ 365లో అన్ని భద్రత చర్యలు ఒక నెల రోజులలో పూర్తి చేస్తామని డి ఈ రాహుల్ తెలిపారు. అన్ని జాతీయ రహదారులపై తీసుకున్న భద్రత చర్యలకి సంబందించిన వివరములను సమర్పించాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డులో జరుగుతున్న పనుల వల్ల ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. కోదాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్ 67 వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకి సూచించారు. కోదాడ-మిర్యాలగూడ రోడ్డులో గోవిందాపురం వద్ద అలాగె మరకొన్ని మలుపుల వద్ద సైన్ బోర్డులు, లైటింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అలాగే మున్సిపల్ కమిషనర్ ల పరిధిలో గల రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చేపట్టిన పనులపై నివేదిక అందజేయాలనీ కలెక్టర్ ఈ ఈ ఆర్&బి సీతరామయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు, ఆర్&బి, ఎన్ హెచ్ ఐ, ఎన్ హెచ్ అధికారులు పాల్గొన్నారు.

ద్రగ్ డిజైన్ వర్క్ షాప్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిలుకూరు



మీట్స్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు (డ్రగ్స్) డిజైన్ వర్క్ షాప్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని విజయవాడ నుండి వచ్చిన ఐఎంఐఎస్ ఫార్మాసూటికల్స్‌కు చెందిన కానవరపు రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని మీట్స్ కళాశాలలో డ్రగ్ డిజైనర్ వర్క్ షాప్‌పై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు కొత్త టెక్నాలజీపై భవిష్యత్తు కెరియర్ మార్గదర్శకం కానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది పైగా విద్యార్థులు డ్రగ్ డిజైనర్‌పై అవగాహన పెంచుకున్నారన్నారు. అనంతరం మొదటగా కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్‌చైర్మెన్ మధిర గౌతమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భద్రం రాజు, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిర్ర కేశవరెడ్డి ,వైస్‌ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి, లైబ్రరీ ఇన్‌చార్జి రామారావు, ఫార్మసీ అధ్యాపకులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ నిర్ణయం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏపీలోని తిరుమలలో తెలంగాణభక్తులకు దర్శనం వసతి కల్పించే విషయంలో తెలంగాణ ప్రజాపతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలన్న డిమాండ్‌ను టీటీడీ బోర్డు ఆమోదించడం పట్ల ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు,గిరిజ హర్షం వ్యక్తం చేశారు శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఈ విషయం ఇప్పటికే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి ఎమ్మెల్సీ బలుపు నూరి వెంకట్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు. పలువురు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఏపీ సీఎం చంద్రబాబుతో సంప్రదించి తిరిగి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకునే విధంగా కృషి చేశారన్నారు. వారానికి రెండు రోజులు మాత్రమే తెలంగాణప్రజాప్రతినిధుల సిఫారసులేఖలను పరిగణలోకి టీటీడీ బోర్డు పరిగణనలోకి తీసుకోనుందన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ సీజయాలి

- జేఏసీ జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష విభాగంలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్ ,నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని జేఏసీ జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని అన్నారు. కెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలల లో తాము భోధన, భోధనేతర విభాగాలలో పనిచేస్తున్నామని చెప్పారు. అనేక సంవత్సరాల నుండి తాము అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా తమను రెగ్యులర్ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామిని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె సయ్యద్, ఎస్‌వోలు శ్రీనివాస్, తేజస్వి, సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదికలో రికవరీలు, పెనాల్టీలు



నవతెలంగాణ-మునగాల

ఉపాధి హామీ చట్టంలో అధికారులు పలువురికి రికవరీలు, పెనాల్టీలు విధించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామీణ ఉపాధిహామీ చట్టం పనులకు సంబందించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023 ఎ ప్రిల్1 నుంచి 2024 మార్చి30వ రకు రూ. 6.17కోట్ల ఆడిట్ జరిగింది. ఈ సందర్భంగా 22గ్రామ పంచాయతీల్లో పనుల వివరాలు ఖర్చుల గురించి అధికారులు ఫీల్డ్‌అస్టిస్టెంట్ నుంచి సమాచారం సేకరించారు. అన్ని గ్రామాల్లో కూడా పనుల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఎంపీడీఓ మొదలు కొని ప్రోగ్రాం ఆఫీసర్, ఏపీఓ ఇంజనీర్, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్‌అసిస్టెంట్ నుండి పెనాల్టీలు, రికవరీ ద్వారా రూ. 2లక్షలా49వేలా131 రాబట్టారు. ఇందులో పెనాల్టీలు రూ.52 వేలు కాగా రికవరీలు రూ.లక్షా 97వేలా131గా తేల్చారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అవినీతి, అక్రమాలు అధికమైనట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల అవినీతి ఆరోపణలపై బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. పనుల్లో అవినీతి అక్రమాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కో రుతున్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ పీడీ శిరీష, అంబుడ్స్‌మెన్ లచ్చీరాంనాయక్,ఏపీఓ లింగారెడ్డి, విజిలెన్స్ ఆఫీసర్ ఆ షారాణి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీనివాస్,ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, ఏపీఓ శైలజ, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు,అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో బాలింత మృతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బాలింత మృతిచెందిన సంఘటన శనివారం నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... దామరచర్ల మండలం జైత్ర తండాకు చెందిన రాజేశ్వరి (22) పురిటి నొప్పులతో నల్లగొండ ప్రభుత్వాస్పత్రిలో చేరింది. శుక్రవారం రాత్రి మగ శిశువుకు జన్మనిచ్చిన రాజేశ్వరి శనివారం సాయంత్రం ఏడు గంటలకు మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. బాధ్యులైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ వద్దిరాజును కలిసిన మున్నూరుకాపు సంఘ ట్రస్ట్ ప్రముఖులు

నవతెలంగాణ-సూర్యాపేట



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సూర్యాపేటకు చెందిన మున్నూరుకాపు సంఘ ట్రస్ట్ ప్రముఖులు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పెద్దిరెడ్డి రాజా, మున్నూరుకాపు సంఘ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు మిర్యాల కృష్ణమూర్తి, అధ్యక్షులు గాలి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్యల నాయకత్వాన పలువురు ప్రముఖులు ఎంపీని కలిసి ట్రస్ట్ భూమి కొనుగోలు చేసి నిర్మిస్తున్న కళ్యాణమండపం కోసం సాయం చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. వారి విజ్ఞప్తి పట్ల ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఆయనను కలిసిన వారిలో పిట్టల వెంకటేశ్వర్లు,గాలి శ్రీనివాస్, గాలి వెంకటేశ్వర్లు, మట్టపల్లి రాధాకృష్ణ, మందారపు దశరథ రామారావు తదితరులు ఉన్నారు.

రామకృష్ణ ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



బోయిన రామకృష్ణ ఆశయాలను సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండలపరిధిలోని అప్పన్నపేట గ్రామంలో జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో 56శాతంఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీలే కాకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను కలుపుకొని పోవడం ద్వారా రాజ్యాధికారం సాధించడం సులభం అవుతుందన్నారు. 2028లో జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీసీ వ్యక్తిని రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్నుకునే దిశగా బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వమేనని, ఈ విషయాన్ని బీసీలు ఎవరు మర్చిపోలేదన్నారు. మొదటగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జిలకర శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు జొన్నలగడ్డ రామనర్సు, నేరేడుచర లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, ఈసారి నాగయ్య, పూల బోయిన గోపి పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న దీక్షలో భాగంగా శనివారం గాంధీ టోపీలు ధరించి మౌన దీక్ష చేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు మాట్లాడుతూ 19 రోజులుగా సమ్మె ప్రభావంతో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్న పేద పిల్లలకు విద్యాబోధన పూర్తిగా నిలిచిపోయిందని అయినా కూడా నేటికీ ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, గౌరవ సలహాదారులు ఎం నీలాంబరి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలతగ, సాయిల్, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య పాల్గొన్నారు.

మాధవరావు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు అకాల మృతి చెందడం పట్ల మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షులు అక్కినేపల్లి వీరస్వామి మాట్లాడుతూ మాధవరావు మృతి హక్కుల ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, కార్యదర్శులు జి వెంకటరమణ, సీహెచ్ కాశీరాం, పుట్ట సత్తయ్య బహుజన మహాసభ ప్రతినిధి గజ్జి రవి, డీసీపీ జిల్లా నాయకులు బి లింగయ్య, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు తిరుగుడు రవి యాదవ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు సీహెచ్ వెంకటాద్రి, వై కిరణ్, ఓబీసీ సంఘం కారింగుల యాదగిరి పాల్గొన్నారు.

విష వాయువు కోరల్లో నల్లబండగూడెం

- గాలి పీల్చాలంటే భయ పడుతున్న గ్రామస్తులు
- పరిశ్రమల నుండి వచ్చే పొగతో అనేక ఇబ్బందులు
- విషవాయువులు వదులుతున్న పరిశ్రమలు
- రంగు మారుతున్న బోరు నీరు

నవతెలంగాణ-కోదాడరూరల్



పరిశ్రమల నుండి వచ్చే విషవాయువులు వలన మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గాలి పీల్చాలంటేనే భయపడాల్సిన పరిస్థితి దాపురించింది. రాత్రిపూట లేదా తెల్లవారుజామున ప్రజలు రద్దీ తక్కువగా ఉన్న సమయంలో చుట్టుపక్కల ఉన్న ఫ్యాక్టరీల నుండి విషవాయువులను వదులుతారు. చలికాలం కాబట్టి తెల్లవారు జామున మంచులో ఈ విషవాయువులు కలిసి పోతాయి.. అందుకనే తెల్లవారు జామున వదులుతూ ఉంటారు. ఇది పీల్చాలంటే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని పీల్చాల్సిందే. ముక్కులోకి వెళ్లిన గాలి ఎంత ఘాటుగా ఉంటుందంటే పీల్చడానికి అదోరకం ఎగుటుగా, దుర్వాసనగా ఉంటుంది.దీంతో ప్రజలు శ్వాసకోశ రోగాల బారిన పడుతున్నట్లు తెలుపుతున్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు అనేకమంది నల్లబండగూడెం గ్రామపరిసరాలో ఉన్న ఫ్యాక్టరీలలో పనిచేస్తూ ఉన్నారు. ఈ విషవాయువులకు కార్మికులు, అటుగా వెళ్లే వాహనదారులు అనేక ఇబ్బందులుపడుతున్నారు. అదేవిధంగా ఫ్యాక్టరీల నుండి వచ్చే మురుగునీటిని కుంటలుగా ఏర్పాటు చేసి వాటిని సమీపంలో వెళుతున్న కాలువలోకి వదులుతున్నారు. గతంలో దీనిపై గ్రామస్తులు అనేక ఆందోళన నిర్వహించారు. రంగు మారిన నీటిని తీసుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. కలుషితమైన విషపుగాలులను పిల్చడం వలన ముఖ్యంగా చిన్నపిల్లలకు వృద్ధులకు అనేక శ్వాస కోశవ్యాధులకు గురికావాల్సి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. అధికారులు స్పందించి పరిశ్రమల నుండి వచ్చే విషపు గాలుల నుండి గ్రామాల ప్రజలను కాపాడాలని కోరుకుంటున్నారు.

గ్రామాన్ని కాలుష్యం నుండి కాపాడాలి
కోల్లూరి రామారావు- మాజీ ఉపసర్పంచ్

కొన్నేండ్లుగా పరిశ్రమలు వెదజల్లే విషపు వాయువులకు గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున ఘాటు వాసన వస్తుంది. దానిని పీల్చడానికి కూడా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పరిశ్రమల నుండి వచ్చే దుర్వాసన తగ్గించుకోవాలని పరిశ్రమలకు సూచించినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

అప్పులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేశాం

- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- మహాత్మగాంధీకి వినతిపత్రం అందజేసిన తాజా మాజీ సర్పంచులు

నవతెలంగాణ-సూర్యాపేట



అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని చివ్వెంల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్రెడ్డి, నూతనకల్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డిలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 20 ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులు ఇస్తే అందులో 19 తెలంగాణాకే రావడం మేం చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి కనువిప్పు కలిగించి బిల్లులు వెంటనే విడుదల చేసేలా చూడాలని మహాత్మాగాంధీకి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు నిర్మల గోవిందరెడ్డి, దారావతు భద్రు, మానస రాము, దారావతు వెంకన్న సుజాత, పుట్ట గురువేందర్, పల్లేటి నాగయ్య, హనుమంతరావులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కాంగ్రెస్ ఎనలేని కృషి చేసిందని, దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, దరిపెల్లి వీరన్న, బాణాల సుదర్శన్‌రెడ్డి, మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఉప్పుల పాపయ్య, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, మడ్డి లింగయ్యగౌడ్, బంటు బద్రీ, సామ ఉపేందర్, మేడిపల్లిఅశోక్ తదితరలు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిధానంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వ ర్యంలో అన్న దాన కార్యక్రమం శని వారం నిర్వహించారు. ఈ సం దర్బంగా పట్ట ణానికి చెందిన జూలూరు శివానంద్ అనిలా దంపతులు అన్న దా తలుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, పాల్గొన్నారు.

కామినేనిలో ఒకరోజు సీపీడీ కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లిలోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం ఒక రోజు సీడీపీ కార్యక్రమం నిర్వహించారు. నార్కట్‌పల్లి ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్ కుడగి మార్గదర్శకంలో, కామినేని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ (కల్నల్) ఎం.ఈ. లూథర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ (కల్నల్) పి.వి. రామమోహన్ గార్ల సహకారంతో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ మారుతి శర్మ మన్నవ, డాక్టర్ సురేంద్ర బాబు గుండ్లూరు గార్ల నేతృత్వంలో, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ నేషనలిస్ట్ డాక్టర్స్ అసోసియేషన్ సహకారంతో ఒకరోజు సీపీడీ కార్యక్రమం వృద్ధాప్య మహిళల ఆరోగ్యం, నా ఆరోగ్యం, నా హక్కుపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రాష్ట్రం అంతటినుండి 400 మంది వైద్యులు, 500 మంది మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎంఆర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు, ప్రఖ్యాత ప్రసూతి, స్త్రీరోగ నిపుణులు, పబ్లిక్ హెల్త్ నిపుణులు, ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు గెస్టు స్పీకర్లుగా పాల్గొన్నారు. వారు వృద్ధాప్య మహిళల ఆరోగ్య సమస్యల గురించి, వాటి నిర్వహణ, ఆహార పోషణ, సామాజిక, మానసిక ఆరోగ్యంపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధాన బృందంలో డాక్టర్ రత్న బాలరాజు, డాక్టర్ వై. అశోక్ దేవ్, డాక్టర్ కె. యజ్ఞశ్రీ, డాక్టర్ కె. నాగమల్లేశ్వరరావు, డాక్టర్ యామిని, డాక్టర్ నితిన్ రాజ్, డాక్టర్ ఫణీంద్ర, టి. నాగేష్, కె. ఓం ప్రకాష్, టి. స్వామి, శ్రీ పరశురాం, సాయిదులు, బేబీ సరోజిని, అలాగే ఏఎన్ఎంలు వాల్త్ అసిస్టెంట్లు ఉన్నారు.

30న సీపీఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-డిండి

సీపీఐ 100 వసంతాలను పురస్కరించుకొని ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో జరిగే భారీ బహిరంగసభ విజయవంతానికి డిండి మండల సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం డిండి సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని, స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర కలిగిన పార్టీ సీపీఐది అన్నారు. బహిరంగ సభను జయప్రదం చేసేందుకు మండల పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, గోరటి వెంకటయ్య, హనుమండ్ల కేశవులు, సోమిడి శ్రీనయ్య, నూనె వెంకటేశ్వర్లు, ఎలిమినేటి హుస్సేన్, వడ్డెమాను లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలిప్పించాలి

- ఎంపీడీఓ శర్మకు కార్మికుల వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం 46 గ్రామపంచాయతీలల్లో పని కార్మికులు, ఉద్యోగులకు గత సెప్టెంబర్ నుండి రావాల్సిన 4 నెలల వేతనాలు ఇవ్వాలని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శేషగిరి శర్మకు శనివారం సమర్పించిన వినతిపత్రంలో ఆలిండియా కిసాన్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, గ్రామపంచాయతీ కార్మికుల సంఘ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యేసు కోరారు. పంచాయతీలలో పని చేస్తున్న కారోబార్లు, పారిశుధ్య రక్షిత మంచినీటి సరఫరా పథకం తదితర పనులు చేస్తున్న ఎంపీడబ్లు, కార్మికులకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లేకుంటే సమ్మె చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు సైదులు, శ్రీనివాసు, దేవయ్య, భిక్షం, శివ పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
ఆదివారం | డిసెంబర్ 29, 2024 | www.navatelangana.com

రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు కల్లూరి రాఘవ ఎంపిక

- టైగర్స్ కుంగ్‌ఫూ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 55 కిలోల విభాగంలో కల్లూరి రాఘవ ఎంపికైనట్టు శనివారం టైగర్స్ కుంగ్‌ఫూ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28,29వ తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతున్న సీఎంకప్ పోటీలలో 33 జిల్లాల నుండి పాల్గొంటారని తెలిపారు.రాఘవ గతేడాది బ్లాక్‌బెల్ట్ సాధించిన వ్యక్తి అన్నారు.ఇప్పటికే అనేక జిల్లాలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.



ఎస్ఎల్ఎన్ఎస్ దేవాలయ చైర్మెన్‌గా అశోక్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం హనుమానువాడలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ కుక్కదూగ అశోక్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కమిటీ చైర్మెన్ అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మెన్‌గా నియమించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవా రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, నాయకులు జంగిటి వినయ్, కమిటీ సభ్యులు కానుగంటి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



నీలం బాపురావుకు ఘన నివాళి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోపరాజుపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీలం బాపురావు అనారోగ్యంతో మృతిచెందడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఆయన మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మండలంలోని పహిల్వాన్‌పురంలో అనారోగ్యంతో మృతి చెందిన బండారి శ్రీరాములు, నెమిలకాల్వలో వంగాల నర్సమ్మ మృతిచెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించారు.బాపురావు మృతదేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పాల్గొని మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో భీమానాయక్, వాకిటిఅనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి,నూతిరమేష్, బెలిద నాగేశ్వర్, సామరాంరెడ్డి, బాతరాజు బాలనర్సింహా,ఉప్పల్‌రెడ్డి, పులిపల్పులరాములు, ఎస్‌కె.రసూల్, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సీపీఐ(ఎం) గ్రామ శాఖల ఆధ్వర్యంలో హనుమాపురం, వడపర్తి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సభలను నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు.శనివారం ఆయన మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామంలో అనేకమంది నిరుపేదలు ఇండ్లు, స్థలాలు లేక అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పదేండ్ల నుండి ప్రభుత్వం నుండి ఇండ్లు, స్థలాలు ఇవ్వకపోవడంతో ఒక్కో ఇంట్లో రెండు మూడు నాలుగు కుటుంబాలు కాపురాలు చేస్తూ అవస్థలు పడుతున్నారని తెలిఆపరు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామసభలు నిర్వహించడం కూడ కమిటీలు వేసి గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హనుమాపురం శాఖ కార్యదర్శి మోటేఎల్లయ్య, వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల మైసయ్య,బండి శ్రీను, తోటకూరి నాగరాజు, నల్ల మల్లేష్ ,ఎండి గోరేమియా, సత్తయ్య, మల్లయ్యలు పాల్గొన్నారు.

ప్రీమెట్రిక్స్, స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, వికలాంగుల శాఖ అధికారి నర్సింహారావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వికలాంగవిద్యార్థులకు తెలంగాణా ప్రభుత్వం వారు 2024-25 సంవత్సరమునకు గాను ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కోసం 1 నుండి 10వ తరగతి చదువుతున్న వికలాంగ విద్యార్థులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్‌కోసం ఇంటర్, ఆపైన చదువుచున్న అదర్ క్యాస్ట్ వికలాంగ విద్యార్థులు రెన్యువల్ కొరకు, కొత్తగా స్కాలర్‌షిప్ కొరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తుల చేసుకోవాలని జిల్లా వయోవృద్ధుల వికలాంగుల శాఖ అధికారి నర్సింహారావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. జనవరి 31వతేదీ తేదీలోపు https://tgepass.cgg.gov.in నందు నమోదు చేసుకొని, జిల్లా అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేదార్ గౌడ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రానికి చెందిన గోలేనా భిక్షపతి, బిర్రు లలితమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాలకు కాంగ్రెస్ మండల నాయకులు, స్వాతి చికెన్‌సెంటర్ ప్రొప్రైటర్ నెమిల కేదారిగౌడ్ శనివారం 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐరేని నవీన్, బిర్రు లవన్, శ్రీను ,మురళి, అవినాష, రమేష్‌గౌడ్, మహేష్, నాని, కరుణాకర్ భాను, నవీన్, సాయి, రవీందర్, నరసింహులు, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని రిబ్కను అభినందించిన ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 30 నుండి 5వరక బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో నిర్వహించే అండర్ 14 జాతీయస్థాయి రగ్బీ బాల్ పోటీలో పాల్గొనే రాష్ట్ర జట్టులో మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని గూని రిబ్క ఎంపిక కావడంతో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన పాఠశాల నుండి జాతీయస్థాయి జట్టుకు ఎంపికై పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు.అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సత్తిరెడ్డి, సిహెచ్.యాదగిరి, ఎస్.పారిజాత, కే హేమలత, కే నర్మద, డి ఉమామహేశ్వరి, కే.స్వప్న, ఎ.రేణుక తదితరులు ఉన్నారు.



పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరిస్తాం

- ఆలేరు తహసీల్దార్ అంజిరెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలవ్యాప్తంగా ధరణిలో పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని తహసీల్దార్ అంజిరెడ్డి నవతెలంగాణ తెలిపారు. మండలవ్యాప్తంగా ధరణి పిటీషన్ పెండింగ్‌లో ఉన్నవి పరిష్కరించేందుకు భూ సంబంధిత పూర్వాపరాలు తెలుసుకుంటున్నామన్నారు.పెండింగ్ సక్సేషన్,పెండింగ్ ముటేషన్, ప్రొవిటేట్ ప్రాపర్టీ,పాసుబుక్ డాటా కరప్షన్, నాలుగు ఆప్షన్లలో అప్లికేషన్ దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. రిమైనింగ్ నాలా వితౌట్ పీ పీపి, ఆర్గనై జేషన్ పిపి కి, అర్బన్ ల్యాండ్ ఏపీసీతో పాటు ప్రైవస్సీ టార్గెట్ ప్రోగ్రాం లాగా కార్యాచరణ పెట్టుకుని రోజువారిగా వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు.సమస్యలు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ కలెక్టర్ నుండి స్పష్టమైన ఆదేశాలు అందాయన్నారు.ప్రజాపాలనలో, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని పరిష్కరించబడ్డాయన్నారు.పరిష్కారం కానివి పరిశీలిస్తామన్నారు.ఆలేరు పట్టణంలో, మండలంలోని శారాజుపేట, కొలనుపాక గ్రామాలతోపాటు పలు గ్రామాలలో మరికొన్ని భూ సమస్యలు ఉన్నాయని తెలియజేశారు.



మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం భువనగిరి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.ఓపీ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆస్పత్రిలో వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. హస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్, చిన్నానాయక్, వైద్య అధికారులు అనిల్‌కుమార్, కిరణ్, కరణ్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



వికలాంగుల కనీస పింఛన్ రూ. 5వేల పెంపు కోసం దేశవ్యాప్త ఉద్యమం



- ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ, జనవరి 20న కలెక్టరేట్ల ఎదుట దీక్షలు
- ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.ప్రకాష్, వనం ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ. 300 నుండి రూ. 5వేలకు పెంచాలని దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఫిబ్రవరి 10న వికలాంగుల సమస్యలపై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుర్పంగ ప్రకాష్, వనం ఉపేందర్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఎన్‌పీఆర్డీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వికలాంగునికి అంత్యోదయ కార్డు ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.దేశంలో2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ 300 చెల్లిస్తుందన్నారు నిత్యావసర సరుకుల ధరలు 300 రెట్లు పెరిగాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పతకాన్ని వికలాంగులందరికి వర్తింపచేయాలన్నారు.రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలన్నారు.2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధుల కేటాయింపులో కేంద ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఫలితంగా 2024 సంవత్సరం పూర్తవుతున్నా లక్ష్యాన్ని చేరుకోలేక పోయామన్నారు.కేంద్ర ప్రభుత్వం అసమర్థత వలన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్,2007 ఐక్యరాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం,నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు.2016 ఆర్పీడీ చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్‌ను రద్దు చేయాలన్నారు..కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలన్నారు.అన్ని రకాల రైలులలో వికలాంగుల ప్రయాణరాయితీ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యూడీ ఐడీ కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి,కోశాధికారి కొత్త లలిత ,జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, యాదగిరి, నాయకులు శ్రీహరి, జోకు స్వామి, నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, అందుకోసం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటిని నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తయినా గాని,ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు.ఇచ్చిన హామీ ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు.ప్రకటన విడుదల చేసిన వారిలో ఉద్యమకారులు బోయ లింగస్వామి మాదిగ, కట్టెల లింగస్వామి, నల్లా అరుణ్ కుమార్‌గౌడ్,గరిశే మహేశ్ ఉన్నారు.

వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ,భువనగిరి డివిజన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ శిల్పిని అన్నారు. శనివారం మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు.ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను వైద్యసేవలు సరిగా అందుతున్నాయా? మందులు ఇస్తున్నారా? వైద్యులు టైంకు వస్తున్నార్నా? లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆస్పత్రి వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రజలకు అందించాల్సిన ఆరోగ్య సేవలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్వినికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చేనేత కార్మికులకు సభ్యత్వం కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి

చేనేత కార్మికులందరికీ సభ్యత్వం కల్పించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి భిక్షపతి ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం అర్బన్ కాలనీ నందు చేనేత కార్మిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక చేనేత సహకార సంఘాలలో అర్హులైన చేనేత కార్మికులకు సభ్యత్వం కల్పించాలన్నారు, త్రిఫ్ట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.చేనేత బీమా వయోపరిమితి లేకుండా మేసే కార్మికులందరికీ వర్తించాలని, 40 శాతం సబ్సిడీని యథావిధిగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు స్టాండ్ మగ్గాలు అర్హులైన వారందరికీ అందించాలని డిమాండ్ చేశారు.వర్క్‌షెడ్లను అర్హులందరికీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, రంగు రసాయనాలు వాడే కార్మికుల కోసం రూ.2లక్షల చేనేత ఆరోగ్య బీమా కార్డు అందించాలని డిమాండ్ చేశారు.పైడిమాండ్లన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తీర్మానించారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి రాములు, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి భిక్షపతి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అమృతం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బడుగు శంకర్, గౌరవ అధ్యక్షులు బడుగు నర్సింహ, అంబాటి యాదగిరి, వేషాలఅశోక్ పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోటకొండూరు

స్కీం వర్కర్లలో ఒకరైన ఆశావర్కర్లు 19 ఏండ్ల నుండి ప్రభుత్వాస్పత్రి సెంటర్‌లో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం రూ.18 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.18000 శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ మండల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎదుర్కొం టున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాతా కార్యక్రమం నడుస్తుందని,ఈ జాతా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశావర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, చీరాల ఉపేందర్, వంగపల్లి సాయిలు, చెరుకుఅనిల్‌చారి, నర్సింహ, బోట్ల తిరుమల, బందెల భాస్కర్,కొల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి సబ్‌జైలు సందర్శన

- జిల్లా ప్రధానన్యాయమూర్తి ఎ. జయరాజు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు భువనగిరి సబ్ జైలును శనివారం సందర్శించారు జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి జరిపి వారికి న్యాయ సహాయం అందచేత, వివిధ కేసులలో కోర్టుకు హాజరు తీరును పరిశీలించారు.70 ఏండ్లు పైబడిన ఖైదీల కేసుల వివరాలు, జైలులో వారికి అందచేస్తున్న వసుతులు, జైలులో ఏర్పాటుచేసిన ప్రిసన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ వ్యవస్థ పనితీరు మొదలగు అంశాలను పరిశీలించి జైలు అధికారులకు, ముఖ్య న్యాయ సహాయ న్యాయవాది ఎస్.జైపాల్, సహాయ న్యాయ సహాయ న్యాయవాదులు ఎన్. రాజశేఖర్, ఎస్.సాయి శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, నాగరాజులకు పటిష్టమైన విధుల నిర్వర్తనలపై తగు సూచనలు చేశారు.



ఇందిరమ్మ ఇండ్లకు అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను నియమించారని,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను నియమించగా అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలని సీపీఐ మండలకార్యదర్శి గాదెగాని మాణిక్యం కోరారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి రేషన్ కార్డులను జారీ చేయలేదన్నారు.ఈ ప్రభుత్వమైనా తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పదేండ్లకింద పెండ్లి చేసుకున్న వారికి నేటి వరకు రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కోరుతున్నారని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి గోపాల్ అన్నారు. ఆలేరు మండల ప్రజాపరిషత్‌లో శనివారం గ్రామప్రత్యేకాధికారులు, మండల వివిధ శాఖాధికారులతో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్నామన్నారు.గ్రామంలోని ప్రత్యేక అధికారుల శాఖల వారిగా పనులను సమీక్షించారు. మండలంలో జరుగుతున్న గ్రామ నర్సరీలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఇలు, మెడికల్ ఆఫీసర్, ఎంపీఓ, ఏపీఎంలు పాల్గొన్నారు.



మండల స్థాయి సమీక్షా సమావేశం

- హాజరైన జెడ్పీ సీఈఓ శోభారాణి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం అందరూ అధికారులు తమ శాఖల వారి ఆ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో విద్యాశాఖ, వ్యవ సాయం, వైద్యశాఖ, పంచా యతీరాజ్, ఇరిగేషన్, ఉపాధి హామీ, సెర్ప్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో బాలస్వామి, ఏపీఎం అంజయ్య, మండల విద్యాశాఖ అధికారితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ కల సాకారం చేసిన నేత మన్మోహన్‌సింగ్

నవతెలంగాణ-భువనగిరి

నిజాయితీకి నిరాడంబరతకు మారుపేరైన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ రాష్ట్రానికి అవినాభావ సంబంధం ఉంది. ,ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కల నెరవేర్చిన దేవుడని మాజీ జెడ్పీటీసీ నీలం పద్మ అన్నారు.శనివారం యాదాద్రి భువనగిరిలో జిల్లా మహిళా కాంగ్రెస్ స్టేట్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్, మాజీ జెడ్పీటీసీ నీలం పద్మ ఆధ్వర్యంలో భువనగిరి వినాయక చౌరస్తా దగ్గర భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు ఎన్నో అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్ని కష్టాలైనా ఓర్పుతో సహించి మనకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప మహనీయుడు మన్మోహన్‌సింగ్‌కు తెలంగాణ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజుల, స్వరూప, రజిత, లక్ష్మీ, నీరజ, స్వాతి, పద్మ, లక్ష్మీ, తార పాల్గొన్నారు.

రామన్నపేట: దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు స్థానిక సుభాష్ సెంటర్‌లో పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఆముదలక్ష్మణ్, మీర్జా అస్లాంబేగ్, గురుకుశివ, కొమ్ము శేఖర్, పున్న అమరేందర్, మహమ్మద్ జానీ, మొహమ్మద్ రిజ్వాన్, లవణంసాయి, మీర్జా ఇనా యతుల్లాబేగ్, గంగాపురంశంకర్, బాలగోని సత్తయ్య పల్లపు రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : మండలంలోని చీమల కొండూరు గ్రామంలో శనివారం భారతదేశ మాజీ ప్రధాని మన్మో హన్‌సింగ్‌కు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, సర్పంచ్ మాజీ జీలుగు కవిత సతీష్ పవన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు మంగనవీన్, కర్నాకర్,మల్లేశ్, బాలస్వామి, ఎల్లయ్య, సోమయ్య, సత్తయ్య, నర్సింహ, శ్రీశైలం, రవి, వెంకటేష్, నర్సయ్య, నారికడప విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



భువనగిరిలో..



రామన్నపేటలో..

నూతన వధూవరులను ఆశీర్వదించిన భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ మధాని పుష్ప ఫిలిప్స్ కుమారుని రిసెప్షన్ వేడుకలలో శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ హాజరై నూతన వధువులను అక్షింతలతో ఆశీర్వదించారు . వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో పుట్ట మల్లేశం, కొలుపుల హరినాథ్, ఆలేరు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పాడి రైతులు పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులకు ఎలాంటి వ్యాదులు వచ్చినా పశు



వైద్యశాలకు వచ్చినట్లయితే చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అప్పనబోయిన వెంకటయ్య, జిట్టబోయిన వెంకన్న, దుండిగల సతీష్, పశువైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి



మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలోని చామలపల్లి గ్రామానికి చెందిన మేక నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా నాంపల్లి మండల కేంద్రంలో పది రోజుల క్రితం మృతి చెందిన జంపాల నరసింహ దశదినకర్మలో శనివారం పాల్గొని అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పానగంటి వెంకటయ్య, నాంపల్లి హనుమంతు, నాంపల్లి బిక్షం, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గాదేపాక రమేష్, పంగ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల పట్ల సోయి లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

- వ్యకాస రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి

తమ ఎన్నికల వాగ్దానంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తానన్న ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా సోయి లేకుండా వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించారు. ఇప్పటికైనా భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి వెంటనే రూ. 12 వేలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్‌షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీ జాబు కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్టు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. లబ్దిదారులను గ్రామసభల ద్వారా అర్హత ఉన్న జాబుకార్డుదారులతోపాటు వలస కార్మికులకు, కూలి పని చేసుకుని బతికే పేదలందర్ని అర్హులుగా ఎంపిక చేయాలని సూచించారు.జాబ్‌కార్డు ఆధారంగా లబ్దిదారులను గుర్తిస్తామంటే చాలామందికి వివిధ కారణాల చేత జాబుకార్డు లేని పరిస్థితి ఉన్నదన్నారు.దాని ఆధారంగానే లబ్దిదారులను ఎంపిక చేయడమనేది కరెక్ట్ కాదని, ఈ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే



స్వస్తి చెప్పి గ్రామాలలో సభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోసం పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, గిరిజన, మహిళ, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. దేశంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీసవేతనాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ అన్నారు.ఈ చట్టాన్ని కూడా అన్ని మున్సిపల్ పట్టణాల్లో అమలు చేస్తున్న రాష్ట్రం కూడా కేరళ మాత్రమేనన్నారు. విద్య, వైద్యం, ఉపాధి తోపాటు అన్ని రంగాలను ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు సేవ చేస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని మతోన్మాద కార్పొరేట్ శక్తుల అనుకూలమైన మోడీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టాలని చూస్తుందన్నారు. ఈ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేరళ వామపక్ష ప్రభుత్వానికి అండగా ప్రజా సంఘాలు, ప్రజాసామిక వాదులు, లౌకిక శక్తులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రూ. 12 వేల స్కీమ్ అమలు కోసం, మోడీ ప్రభుత్వం దళితులపై జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, దళితవాడల అభివృద్ధి కోసం, చట్టాల అమలు కోసం, కూలీ రేట్ల పెంపు కోసం, భూమి పంపిణీ కోసం, జనవరి 1 నుండి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కూలీ వాడలలో, దళిత గిరిజన పేటలలో పర్యటనలు చేస్తామని దాని ఆధారంగా గుర్తించిన సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ పోరాటాలను ప్రజలు, వ్యవసాయ కార్మికులు బలపరిచి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఆరేడు మండలాల్లో కొనసాగుతున్న భూపంపిణీ నిషేధం ఎత్తివేత కోసం కూడా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలలో మున్సిపల్ పట్టణాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని ప్రారంభిస్తామని చెప్పిన దాని ప్రకారం అమలు చేయాలని కోరారు. ఈ వర్క్ షాప్‌లో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్ ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, దొడ్డి భిక్షపతి, వల్లంబట్ల శ్రీనివాసరావు, మాన సాలయ్య, రాపోతు పద్మ, కేతావత్ లక్ష్మి, చింతకాయల నరసింహ, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కటికల రామచంద్రం, నాయకులు పొట్ట వెంకటయ్య, చారకొండ వెంకటేశ్వర్లు, పావనగంటి నగేష్, చెక్కిళ్ల ఉపేంద్ర, గాదేచంద్రయ్య, గడ్డం సుదర్శన్, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతులకు పట్టాల పంపిణీలో అన్యాయం జరగకుండా చూస్తాం

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో ప్రభుత్వ మరియు అటవీశాఖ, కాంధీశికుల భూముల ను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాల పంపిణీలో అన్యాయం జరగకుండా చూస్తామని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ధరణి పోర్టల్ పైలట్ ప్రాజెక్టు కింద తీసుకోబడిన తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో గత ఆరు నెలలుగా రెవెన్యూ శాఖ సాగు భూములలో సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సర్వే పూర్తి అవడంతో ఈ మండలం పరిధిలోని సాగు చేసుకుంటున్న రైతులకు భూపట్టాలను అందించే విషయంలో ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం జిల్లా యంత్రాంగం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. దీనిలో భాగంగా శనివారం నాడు కూడా స్థానిక శాసనసభ్యులు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విజయ విహార్ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ల తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి, కర్నాటి లింగారెడ్డి ల తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములలో డి ఫారెస్ట్ భూములు, అటవీ శాఖ భూములు, కాంధీశికుల భూములు, ప్రభుత్వ భూములలో ప్రస్తుతము ఎవరెవరు రైతులు సాగు చేసుకుంటున్నారు, కబ్జాలో ఎవరు ఉన్నారు అనే విషయంలో పూర్తిగా ఒక నిర్ణయానికి రావాలని చర్చించినట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక అటవీశాఖ అధికారి సంగీత, గతంలో సర్వేలో పాల్గొన్న తాసిల్దారులు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. కాగా తిరుమలగిరి మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు తమ భూములకు సంబంధించి సర్వే నంబర్లు గజిబిజిగా ఉన్నాయని పూర్తిస్థాయిలో సర్వే చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డిని కోరారు

ఉపాధితో సంబంధం లేకుండా వ్యవసాయకార్మికులకు రూ.12 వేలివ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉపాధి హామీకి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు ఇవ్వాలనివ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్.చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ముఖ్యంగా భూమిలేని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి హామీలో వంద రోజులు పొందిన వారై ఉండాలి ఆధార్ కార్డు భూమి పట్టా పాస్ బుక్ ఆధారంగా కే,12 వేల రూపాయల పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, దీని



మూలంగా వ్యవసాయ కార్మికుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. విధివిధానాలు రూపొందించి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి ఇవ్వాలని కోరారు. లబ్దిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని కోరారు. లబ్దిదారులను కుదించే చర్యలకు స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది భూమిలేని పేదలు ఉన్నారని అందులో కేవలం 10 లక్షల మందికి సరిపోను బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించారన్నారు. మొదటి విడతలో రూ. 600 కోట్లు ఇచ్చి రెండో విడతలో మిగిలిన డబ్బు ఇస్తామంటున్నారు మొత్తం లబ్ధిదారులకు ఇస్తే 4800 కోట్లు అవుతుందని ఈ మొత్తం డబ్బును కేటాయించి లబ్ధిదారులకు పరిహారం అందించే విధంగా చూడాలని కోరారు. ఉపాధి హామీ వంద రోజులకు లింకు పెట్టి లబ్ధిదారుల ఎంపిక విధానంలోనే లోపభూయిష్టంగా ఉందన్నారు. ఆధార్ బ్యాంకు అకౌంట్ కు ఆన్లైన్ మాస్టర్ కు లింకు పెట్టి చాలామంది పేదలను పనికి దూరం చేస్తున్న దుస్థితి నెలకొన్నదని విమర్శించారు.ఒంటరి మహిళలు, వికలాంగుల గ్రూపులకు పని కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీలు యావరేజ్ పని దినాలు 40 రోజులు మాత్రమే ఉన్నాయని పేద వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధితో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, కంబాలపల్లి ఆనంద్, పిల్లుట్ల సైదులు, చింతపల్లి లూర్దు మారయ్య, మన్నెం బిక్షం పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

- మహిళా ఉపాధ్యాయులే బోధన చేయాలని డిమాండ్

నవతెలంగాణ-గరిడేపల్లి

మాకు మహిళా ఉపాధ్యాయులే బోధించాలంటూ మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.19 రోజులుగా కస్తూర్బా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.మహిళా ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్న కారణంగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని మండల విద్యాధికారికి ఆదేశాలు అందాయి.దీంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కస్తూర్బాపాఠశాలకు పంపించారు. ఈ నేపథ్యంలో కస్తూర్బా పాఠశాలలో ఉన్న బాలికలందరూ మాకు మహిళా ఉపాధ్యాయులే కావాలని వారే మాకు తరగతులు నిర్వహించాలని కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులకు నచ్చచెప్పి అధికారులు తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు.ఈ విషయంపై మండల విద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న



ఆరుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి తాత్కాలికంగా కస్తూర్బా పాఠశాలలో తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.అక్కడ విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులే కావాలని కోరినప్పటికీ వారు సమ్మెలో ఉన్నారని, సమ్మె అనంతరం వారే తరగతుల నిర్వహిస్తారని నచ్చచెప్పి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక చేసిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థినులకు నష్టం జరగకుండా తరగతులు నిర్వహించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జోరీగల ఆంజనేయులు భార్య పుష్పలత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్నహెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పుష్పలత కిడ్నీలు చెడిపోయి అనారోగ్యానికి గురై మృతి



చెందడం బాధాకరమన్నారు. నగదు అందజేసిన వారిలో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నాయకులు, ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, వి. జితేందర్ యాదవ్, ఏ. నాగార్జున రెడ్డి, అలుగుల సాల్ రెడ్డి, కే. అంజయ్య, బి వెంకటేశ్వర్లు, జి .యాదగిరి, డి. రవికుమార్, ఏ రమేష్, వి. ప్రవీణ్, ఏ. పరమేష్ ఉన్నారు.

'విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి'

నవతెలంగాణ-మఠంపల్లి

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం. రాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ఉన్న త పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయమైన విద్యను బోధించాలని, నాణ్యమైన



భోజనం పెట్టాలన్నారు. మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డి.రమేష్, అఖిల్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

'శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు బొప్పని నగేష్ కోరారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రెండు పర్యాయాలు శంకర్‌నాయక్ డీసీసీ అధ్యక్షునిగా ఉండి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లి జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి శంకర్‌నాయక్ సేవలను గుర్తించి శాసనమండలికి పంపిస్తే బడుగు, బలహీనవర్గాల గొంతుకై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి చేరవేసేలా ముందుండి నడిపిస్తారని అన్నారు.

30 వరకు ఓపెన్ టెన్త్,ఇంటర్ స్పెషల్ అడ్మిషన్లకు అవకాశం

నవతెలంగాణ-పెద్దవూర

ఓపెన్ టెన్త్(పది),ఇంటర్ ప్రత్యేక అడ్మిషన్ల గడువు ఈనెల ముగిసినదని స్పెషల్ అడ్మిషన్లకు ఈనెల 30వరకు అవకాశం ఇచ్చారని ఆసక్తి వున్నవారు దరఖాస్తులు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సహాయ కో ఆర్డినేటర్ హిమావంతరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఒక్క సంవత్సరంలో ఇంటర్ చేసుకునే అవకాశం ఉందని ఆసక్తి వున్నవారు అడ్మిషన్లు పొందాలని పేర్కొన్నారు.ఓపెన్ టెన్త్(పది) అడ్మిషన్ల కోసం టీసీ,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటోస్,ఇంటర్ అడ్మిషన్లు కోసం టెన్త్ మెమో,టీసీ,కులం ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు, ఫోటోస్‌తో అప్లయ్ చేసుకోవాలని కోరారు.వివరాలకు 8919350463ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును త్వరగా అమలు చేయాలని మాదిగ కళామండలి రాష్ట్ర మహిళా కన్వీనర్ సీహెచ్ మల్లిక కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు-వెయ్యి గొంతుల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాదిగ కళామండలి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం మండల కళామండలి మండల అధ్యక్షులుగా చెట్టుపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రావణ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కళా మండలి



నియోజకవర్గ ఇన్చార్జి కొంగర సైదులు, ఉమ్మడి నల్లగొండ ఇంచార్జ్ డి. రాణి సింగర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల సైదులు, ఆ సంఘం సీనియర్ నాయకులు చెట్టుపెల్లి భాస్కర్, చెట్టుపల్లి కాన్సిరాం, కంది కంటి నాగబాబు, బండి శీను, మాగి నాగయ్య, సిహెచ్ రాజు, మాచర్ల వెంకట్, సిహెచ్ అశోక్, సిహెచ్ మహేష్, సిహెచ్ సైదులు పాల్గొన్నారు.

కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది సమ్మెతో

కుంటుపడుతున్న చదువు

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టడంతో పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థినులు ఆటలకే పరిమితమై పాఠశాలలో కాలక్షేపం చేయవలసి వస్తుంది. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం బోధన, బోధ నేతర సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. నాంపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాల విద్యార్థులు మొత్తం 275 మంది ఉండగా ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనడంతో పాఠాలు బోధించేవారు లేక 87 మంది విద్యార్థినులు ఇంటికి వెళ్లి పోయారు. ప్రస్తుతం శనివారం 188 మంది విద్యార్థినిలు మాత్రమే పాఠశాలలో ఉన్నారు. ఇద్దరు వంట మనుషులు, ఒక ఉపాధ్యాయురాలు, ఇద్దరూ గెస్ట్ ఉపాధ్యాయులు, ఒక వాచ్మెన్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేజీబీవీ పాఠశాల, కళాశాలలో నిరుపేద విద్యార్థులు మాత్రమే విద్యనభ్యసిస్తున్నారని ఉపాధ్యాయులు సమ్మె చేయడంతో విద్యార్థుల చదువు కుంటుబడి పోతుందని, విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థినులు అనారోగ్య బారిన పడుతున్నా పట్టించుకునే వారే లేరని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బోధన, బోధ నేతర సిబ్బంది 19 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సమ్మె విరమణ ప్రయత్నాలు చేసి విద్యార్థుల చదువుకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోకపోవడంతో



ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కేవలం రెండు మూడు నెలలు మాత్రమే ఉన్నాయని ప్రభుత్వం వెంటనే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమ్మె విరమింప చేయాలని, ఉపాధ్యాయులు కూడా ఆలోచించాలని కోరుతున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ఇతర ప్రభుత్వ పాఠశాలల నుండి ఉపాధ్యాయులను కేజీబీవీ పాఠశాలలకు పంపించి పాఠశాలలను నడిపించాలని చూడడం సరికాదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అప్పటివరకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ వెంటనే ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి పది లక్షల జీవిత బీమా, 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి పదవి విరమణ పొందిన వారికి పదవి విరమణ చేయబోయే వారికి 25 లక్షల రూపాయలు బెనిఫిట్ ఇవ్వాలని, ప్రభుత్వ విద్యాశాఖలో ప్రభుత్వం నియమించే ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలనేవి తమ ప్రధానమైన, న్యాయమైన డిమాండ్లని వెంటనే పరిష్కరించాలని కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని గాంధీనగర్ 35వ వార్డుకు చెందిన పేద కుటుంబానికి చెందిన దానరి సతీష్ స్వప్నల ఇల్లు విద్యుద్ఘాతానికి కాలిపోయింది. శనివారం సామాజికవేత్త, ఫెయిత్ బంజారా శ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ తనవంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో రమాబాయి, ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ప్రతి ఎకరానికి సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కొండపోచమ్మ నుండి వచ్చే జగ్దేవ్‌పూర్ కాల్వ - తుర్కపల్లి కాల్వ - ఎంతుర్కపల్లి కాల్వ తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామం వద్ద ఆగి ఉన్న 5కి.మీ కాల్వ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కాల్వ పనులు పూర్తయితే రుస్తాపూర్, పెద్దతండా, వడపర్తి, అనంతారం, తాజ్‌పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వా నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబీనగర్ చెరువు నిండి రైతులకు నీరందుతుందని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

గ్రంథాలయాలు ప్రగతికి సోపానాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రంథాలయాలు ప్రగతికి సోపోనాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోమరబండ గ్రామపరిధిలో ఉన్న తేజ విద్యాలయ పాఠశాలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత మీద ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టతను వివరించారు.హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగంగా షీరోస్ కార్యక్రమంలో పాల్గొన్న తేజ విద్యాలయ చిన్నారులు శ్రేష్ఠ, నిరంజన, సాయి విఘ్నతలు వంగవీటి రామారావు ప్రత్యేకంగా రూపొందించిన 'షీరోస్' పుస్తకాన్ని అభిమానంతో అందించారు. పోతుగంటి నాగేశ్వరరావుగారు సలహా మేరకు తేజ విద్యాలయ చిన్నారులు సంక్రాంతి పండుగ వరకు అందరు కలిసి 1000 పుస్తకాలను సేకరించి కొమరబండలో నూతనంగా ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని డైరెక్టర్ సోమిరెడ్డి ద్వారా ప్రకటింపజేశారు. ఒక మంచి సామాజిక కార్యక్రమంలో పాల్గొనేలా విద్యార్థులు ముందుకు రావడం సంతోషదాయకమని కొనియాడారు. ముందుగా వంగవీటి రామారావును డైరెక్టర్ సోమిరెడ్డి శాలువా జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి నాగేశ్వరరావు, నోముల వెంకటేశ్వరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులలో ప్రతిభావంతులను మరింత ప్రోత్సహిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టాపర్‌కు ప్రతిఏటా స్వర్ణపతకం అందించేందుకు పోలీసు శాఖ-ఏసీబీలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చౌగాని యాదగిరిగౌడ్ తన కుమారుడు కీ.శే. శ్యాంప్రసాద్ జ్ఞాపకార్థం రూ.1.25 లక్షల నగదును విరాళం ఇచ్చారని కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదరికం కారణంగా పెద్దగా చదువుకోలేక చౌగాని యాదగిరి తన కుమారుడి స్మారకార్థం గోల్డ్ మెడల్ ఏర్పరచడం సముచితంగా ఉంటుందని భావించారని తెలిపారు. ఈ డబ్బును కళాశాలలో శాశ్వత డిపాజిట్ గా ఉంచి దీని పైన వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ టాపర్ కు శ్యాంప్రసాద్ గౌడ్ పేరు మీదుగా గోల్డ్ మెడల్ ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బడుగుబలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్వర్ణపతక దాతగా ముందుకు వచ్చిన యాదగిరిగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డిజిటలైజేషన్ ద్వారా సత్వర సేవలు

- సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యావర్

నవతెలంగాణ-నకిరేకల్

డిజిటలైజేషన్ ద్వారా సత్వర సేవలు సాధ్యపడతాయని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యావర్ పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతికత ద్వారా ప్రతి వారికి, గ్రామీణ ప్రజలకు న్యాయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ సేవ



కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సేవ కేంద్రం ద్వారా అడ్వకేట్‌లు తమ ఫైలును ఫైలింగ్ చేయవచ్చని ఎన్రోల్మెంటు తప్పనిసరిగా చేసుకోవాలని న్యాయవాదులకు సూచించారు. దీని ద్వారా అందరికీ న్యాయ సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంబయ్య తో పాటు న్యాయవాదుల బృందం, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-శాలిగౌరారం



అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చింతలూరు గ్రామంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. మాల మహానాడు యువజన నాయకులు వీరనాయకం నరేష్ , సీపీఐ(ఎం) మాజీ గ్రామ కార్యదర్శి అనంతరావు, కేవీపీఎస్ మండల కార్యదర్శి దాసరి దేవచిత్తం మాట్లాడుతూ దేశ ప్రజలకు కేంద్ర హోం మంత్రి క్షమాపణ చెప్పాలని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పుల్లెంలను ఎంపీటీసీ పరిధిగా గుర్తించాలి

నవతెలంగాణ-చండూరు



చండూరు మండలంలోని పుల్లెంల గ్రామాన్ని ఎంపీటీసీ పరిధిగా గుర్తించాలని కలెక్టర్ త్రిపాఠికి బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని పుల్లెంల గ్రామ పంచాయతీ మేజర్ గ్రామపంచాయతిగా కోనసాగుతుందని, గతంలో పుల్లెంల, ఇడికూడ కలిపి ఒక ఎంపిటిసిగా ఏర్పాటు చేశారని ఇప్పుడు పుల్లెంల గ్రామంలో 2247 ఓటర్లు ఉన్నారు. కావున ఇడికూడ గ్రామం కాకుండా పుల్లెంలని మాత్రమే ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో పుల్లెంల మాజీ సర్పంచ్ బొబ్బల మురళీ మనోహర్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, కర్నాటి శివకుమార్, శాంతి స్వరూప్ తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



నల్లగొండ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల రెండో రోజు టోకెన్ సమ్మెలో భాగంగా నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం ముందు కార్మికులతో రెండో రోజు డిమాండ్స్ తో కూడిన ఫ్లకార్డ్స్ ప్రదర్శించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సోషల్ మీడియా జిల్లా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల నాయకులు పొట్టపంగి సైదులు, బక్కతోళ్ళ రేణుక, బోగరి సైదులు, చింతకింది భద్రయ్య, కుడతాల లింగమ్మ, పోలే సుధాకర్, నాగమణి, శంకరయ్య, యాదగిరి, నరసింహ, మల్లయ్య, భీమయ్య ప్రణయ్, కళ్యాణి, భాగ్యమ్మ, సైదమ్మ, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న టోకెన్ సమ్మె శనివారం తో రెండవ రోజుకి చేరుకుంది.దామరచర్ల ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికుల ను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ భైరం దయానంద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ 26 వేల ఇవ్వాలనిడిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు, ఎండి జైరుద్దీన్, ఏ సైదులు, నాగ మల్లయ్య, నాగయ్య, జోలమ్మ సోమమ్మ ,సుందరమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతన రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మె సందర్భంగా దేవరకొండ ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . ఈ సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎరుకల నాగరాజు, ఏకుల మల్లయ్య, ఏకుల లక్ష్మి ,ఏకుల పుష్పలత, గడుసు బయన్న, నల్ల పార్వతమ్మ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు రెండవ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందరప్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలొ అధ్యక్షులు మంద ఎల్లయ్య, నాయకులు కల్లూరి యాదగిరి, చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, బుల్లెదు సైదులు, దండు నాగరాజు, మాడగొని



నార్కట్‌పల్లి

సైదులు, గంధం కృష్ణ, కురం యాదయ్య, చేపూరి యాదయ్య ఎటుకూరు ఎల్లమ్మ కొత్తూరు శంకరమ్మ మంద మల్లమ్మ లింగాల యశోద, దండు ఈదమ్మ, రమణ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెకు సిద్ధమవుతామని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మండల శనివారం రెండవ రోజు టోకెన్ సమ్మెలో భాగంగా ఎంపీడీవో కార్యాలయలో మండల పరిషత్ సూపరిడెంట్ కు నరసింహ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికులు సంవత్సరాలు తరబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారంగావేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ఐడెంటి కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.. ఈ కార్యక్రమంలోతెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిఏర్పుల సైదులు. చండూరు మండల కార్యదర్శి నాంపల్లి శంకర్,పుష్పలత, అధ్యక్షులుముంత వెంకటేశ్వర్లు,వెంకటాచారి,కృష్ణయ్య, బిక్షమయ్య మహేందర్, నాగేష్, కలమ్మ,మల్లయ్య, బిక్షం, నరసింహ, ఏర్పులసత్తయ్య, కురుమర్తి కృష్ణయ్య బిక్షమయ్య, సాలయ్య, లింగమ్మ అంజమ్మ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ వర్కస్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రెండవ రోజు పంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కార్మికునికీ ప్రమాద బీమా ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగిల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షురాలు గాదెపాక మరియమ్మ , సహాయ కార్యదర్శి అబ్బనబోయిన వెంకటయ్య నాంపల్లి నరేష్, గణేష్ లక్ష్మయ్య, సులోచన, జైపాల్ రెడ్డి, నిరంజన్, ఎల్లయ్య సైదమ్మ, రాములమ్మ ఉషయ్య గణేష్ తదితరులు, పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.శనివారంమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికులుచేపట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రెండవ పీఆర్సి పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని,జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నీలకంఠం రాములు, చేతివృత్తుదారుల సంఘం మండల నాయకులు సల్వోజు రామలింగా చారి,గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఊరుపక్క లింగయ్య,పోలేపల్లి రాములు, నల్లవెల్లి యాదయ్య,నక్క నరసింహ, మైలారం నరసింహ,మంజుల,ముత్తమ్మ, తుప్పరి యాదమ్మ, ఊరు పక్క వెంకటయ్య, చెక్క పెంటయ్య,వట్టిపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాక అర్ధాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం



కట్టంగూర్

ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య,మండల అధ్యక్షులు నర్సింగ్ శ్రీను, ఉపాధ్యక్షులు కె, వినోద్, గుడుగుంట్ల వెంకటయ్య, కె, రామలింగయ్య, పల్ల జానయ్య, యాదమ్మ ముత్తయ్య బండారు మధు, బెల్లి లింగయ్య, వినోదా, రేణుక, గిరి, ఎల్లమ్మ,లక్ష్మి,రాములు, యాదయ్య, పరమేష్,లింగయ్య, రమేష్, వెంకన్న ఉన్నారు.

అనుమతుల్లేని నిర్మాణాలు కూల్చివేత

● సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మున్సిపాలిటీ అనుమతులు లేకుండా సాగర్ రోడ్డులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో కూల్చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ రోడ్డులో మున్సిపాలిట అనుమతులు లేకుండా ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ విషయంపై రెండు నెలల క్రితం మున్సిపాలిటీ నుంచి వారికి నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా ఈనెల 18న మరోసారి నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. మున్సిపల్ చట్టం నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేయడం వల్ల అక్రమ నిర్మాణాన్ని తొలగించినట్టు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే నిబంధన ప్రకారం తొలగించడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణాలు చేపట్టే ముందు ఇంటి యజమాని ముందుగా మున్సిపాలిటీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహసీల్దార్ హరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పుల్లారావుకు అప్రిసియేషన్ అవార్డు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో హైదరాబాదులో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మాజీ ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావుకు నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు దక్కింది. మొదటి రోజు ప్రారంభ వేడుకకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ, ముగింపు వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. నాలుగేండ్లుగా ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో కలకత్తా, న్యూఢిల్లీ, తిరువనంతపురం, అహ్మదాబాద్, ప్రస్తుతం తెలంగాణలోని హైదరాబాద్, వరుసగా నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు తీసుకుంటున్నారు. ఈ అవార్డ్ రావడం పట్ల సీనియర్ డాక్టర్లు, నల్గొండ డాక్టర్లు, నల్గొండ ప్రజలు డాక్టర్ పుల్లారావు కు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తను ఒక డాక్టర్‌గానే కాకుండా ఒకసాధారణ మనిషిగా, సామాజికవేత్తగా, సమాజంలో ఉన్న పేదవారికి ఆరోగ్యం పట్ల అనేక అవగాహన సదస్సులు, హెల్త్ క్యాంపులు, వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, నిరంతరం కార్నియా సేకరణ, మొక్కలు నాటుట, పేదవారికి స్లమ్ ఏరియాస్ అన్నదాన కార్యక్రమాలు, అటు గవర్నమెంటు ప్రైవేటు సంస్థల చేపట్టే కార్యక్రమంలో పాల్గొనుట, విద్యార్థులను మోటివేట్ చెయ్యడం, రక్త దానం శిబిరాలు, నేత్రధాన అవగాన సదస్సులు నిర్వహిస్తూ ముందుకు వెళ్తాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ తను సాధించిన ఈ అవార్డులో అన్ని నల్గొండ ప్రజలకు నల్గొండ డాక్టర్లకు అంకితం చేస్తున్న అని అన్నారు.ఈ అవార్డులు వెనుక నేను చేసే కార్యక్రమానికి తన సతీమణి డాక్టర్ అనిత రాణి పూర్తి సహకారాన్ని సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, పలువురు డాక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సాలి నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్ డాక్టర్ దిలీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రవీందర్ రెడ్డి, నేషనల్ ప్రెసిడెంట్, డాక్టర్ అశోకన్, డాక్టర్లు జయలల్, సంజయ్ సింగ్, గుత్తా సురేష్, యాదవ్, కాలి ప్రసాద్ రావు, ద్వారక నాద రెడ్డి, అశోక్, బాలాజీ, విజయ రావు, శేషు మాధవ్, యాకేందర్‌రెడ్డి, గంగాసాగర్, రామ్ కిరణ్ దేవేందర్‌రెడ్డి, నీలగిరి సభ్యులు డాక్టర్లు వసంతకుమారి, అనిత రాణి , యాదయ్య ప్రవీణ్, విజయకుమార్, రమేష్, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన జంపాల నరసింహ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం అతని దశదిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి యువ నాయకులు కుంభం చరణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ వార్డు సభ్యులు కామిశెట్టి పాండు, గౌరు కిరణ్, గంజి సంజీవ, వర్కల శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, మోర సాయి, గిరిబాబు, బెల్లి పాండు, నాంపల్లి బీషం, వెంకటేష్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల మరణించిన రంగు నర్సింహులు, రామల్ల నరసయ్య,కోట్ల రామచందర్, ఇటీవల హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు కుటుంబాలను శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించారు.మనోధైర్యాన్ని కల్పించి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ నాయినిరాంచంద్రారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ గ్యాదపాక నాగరాజు,మండల జనరల్ సెక్రటరీ ఎర్ర మల్లేష్,బబ్బురి సత్యనారాయణ, కాసుల లవన్‌రెడ్డి, ఎగమాటి అంజిరెడ్డి, వేణురెడ్డి,శిగ శ్రీనాథ్,గొర్లరాజు, కొల కృష్ణ,గంగారపు ఆగయ్య,సామ రవీందర్‌రెడ్డి ,బండి సాయికుమార్, సాయిరెడ్డి కర్నాకర్‌రెడ్డి, రామల్ల రామచందర్, క్యాసగల్ల ఆంజనేయులు, కోట్ల నర్సయ్య,శాతం నర్సయ్య,రామల్ల అజయ్, కోల భద్రి, హరిచంద్రారెడ్డి, శాతం రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి

నవతెలంగాణ-వేములపల్లి



నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిం చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని ఎల్14 లిప్టను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ అయకట్టు మొత్తం నాగర్జున సాగర్ లో అంతర్భాగమని ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరించి ఆయకట్టుకు నీరు అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల లిప్టులు మరమ్మత్తుకు నోచుకోక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం లిప్టుల మరమ్మత్తులు నిర్వహించి, సిబ్బందిని నియమించి పూర్తిస్థాయిలో చివరి భూములకు నీరంధించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చల్లబట్ల ప్రణీత్ రెడ్డి ,పుట్టల సైదులు, అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, రామకృష్ణ చారి, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, బసవయ్య ఉన్నారు.

తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ జీవితాలను, సమయాన్ని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. శనివారం ఆయన మినిస్టర్ క్వార్టర్స్‌లో ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందచేసి మట్లాడారు. ప్రభుత్వం ఉద్యమకారులపై దృష్టిసారించి తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక నంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కోనేటి రమేష్, కిరణ్, రమేష్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఇందిరమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి సర్వే చేయాలి. గ్రామాలలో అనుభవం లేని వారితో అధికారులు సర్వేలు చేయిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హేస్సేన్ అన్నారు.శనివారం మండలపరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు.నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం ఇండ్లు ఇస్తామని మొబైల్‌యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దంగ్గరే ఉండి అధికారులు ఎప్పుడొస్తారని ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్ సెక్రెటరీలు సర్వేలో పాల్గొనాలని, అనుభవం ఉన్న సర్వేయర్లతో సర్వే చేయించి ఇండ్లు ఇవ్వాలన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఉన్నా.. లేకున్నా ఖాళీ స్థలం ఉన్నవారికి బేస్ మట్టం కట్టి ఉన్నవారికి అందరికి ఇస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి అన్నారు. పదేండ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు లేని వారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నెట్టి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యుడు చింతకుంట్ల సైదయ్య, సీనియర్ నాయకులు చింతకుంట్ల వీరయ్య పబ్బతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచకపోతే ప్రభుత్వంపై యుద్ధమే

నవతెలంగాణ-మర్రిగూడ



పింఛన్లు పెంచకపోతే ప్రభుత్వంపై యుద్ధమే జరుగుతుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని భారతి గార్డెన్ లో జరిగిన వికలాంగుల పోరాట సమితి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పింఛన్లు పెంచాలనే ఊసే ఎత్తటం లేదని,వికలాంగుల,వితంతు,వృద్ధాప్య పింఛన్లు పెంచకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాలయాపన చేయకుండా తక్షణమే ప్రభుత్వం పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం,అంత్యోదయ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు.అనంతరం మండల విహెచ్పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేతరి రాములు,మహిళా అధ్యక్షురాలుగా పోలే కావేరి,మరో 10 మంది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్,ఐకెపి సిసి నరసింహ,రంగారెడ్డి జిల్లా నాయకులు యాచారం జంగయ్య,సలీం,డేరంగుల ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కొంపల్లి సైదులు అకాలంగా మృతి చెందారు. 2002-2003 ఏడాదికి చెందిన చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదివిన అతని స్నేహితులు సైదులు కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో స్నేహితుల వద్ద సేకరించిన రూ.30వేలను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి స్నేహితులు ఉన్నారు.

అనసూయమ్మ దశదిన కర్మకు హాజరైన పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండల కేంద్రము వాస్తవ్యులు అయినటువంటి కర్నాటి అనసూయమ్మ పెద్దకర్మకు శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్‌బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు కర్నాటి మల్లారెడ్డిని కలిసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, పెద్దవూర యంపిటిసిల సంఘం అధ్యక్షుడు, మాజీ యంపిటిసి పులిమాల కృష్ణారావు,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి,ఉదయ్ కిరణ్, పూస్ రెడ్డి రవీందర్ రెడ్డి,బొలిగొర్ల కోటి,మేకల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-పెద్దవూర

కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. వాటిని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

నా క్లైంట్ అయిన PUNJAB NATIONAL BANK, Meerbagh Colony, Nagonda Branch మేనేజర్ గారి సూచన మేరకు ఇచ్చు నోటీస్ ఏమనగా!

నా క్లయింటును సుంకరి నాగరాజు తండ్రి లింగయ్య గౌడ్ గ్రా॥ ఖాజీరామారం గారు లోగా IDBI BANK, Nalgonda Branch లో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ఆస్వాదిన తనఖా చేసి ఋణము పొందినారు. నదరు ఆస్తికి సంబంధించిన లింకు విక్రయ దస్తావేజు నెం:6095/2009 నఖలు దస్తావేజును మరియు మిగిలిన ఒరిజినల్ దస్తావేజులను బ్యాంకులో డిపాజిట్ చేసి రుణము పొందినారు. నదరు సుంకరి నాగరాజు గారు నా క్లయింటు అయినా Punjab National Bank, Meer-rbagh Colony Nalgonda Branch గారిని ఆశ్రయించి ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని Take Over Loan (or) రుణము బదిలీ నిమిత్తం తనఖా చేసి ఋణము పొందుటకు ఎవరికైనను అభ్యంతరములు ఉన్నచో, ఈ నోటీస్ ప్రచురించిన (5) దినములలో తగు సాక్ష్యాధారములతో నన్ను సంప్రదించగలరు. అట్లు కానీ యెడల పై ఋణము మంజూరు పై ఎవరికైనను అభ్యంతరములు లేవని భావించి నా క్లయింటు ఋణము మంజూరు చేయుదురు.

షెడ్యూలు ఆస్తి

నల్లగొండ జిల్లా మరియు పట్టణం, సర్దార్ చకిలం శ్రీనివాస్ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీలో గల ప్లాట్ నెం:75, సర్వే నెం: 1342, విస్తీర్ణం: 235.55 చదరపు గజములు ఇట్టి ఆస్తికి హద్దులు - ఉత్తరం: 33 ఫీట్ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 74 తూర్పు.33 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాట్ నెం: 82.

ఇట్లు
పి. ప్రవీణ్ బాబు అడ్వకేట్
రామగిరి. నల్లగొండ పట్టణం మరియు జిల్లా
సెల్: 9440334883

ప్రకటన

ఇందుమూలముగా ప్రజానికానికి తెల్పున దేమనగా, ఇట్టి నోటీసు, నా క్లయింటు శ్రీమతి జిడిగం సౌమ్య భర్త ఎస్. పూర్ణచందర్, నివాసం: పీర్జాదిగూడ, మేడిపల్లి మండలం గారి, ఆదేశానుసారము ఇచ్చుచున్నాను.

దివి.14/12/2024 వ రోజున, నా క్లయింటు శ్రీమతి జిడిగం సౌమ్య గారు, (1)జి. వేణు మాదవ శర్మ మరియు (2) వై.నటరాజు గారల నుండి సెమిఫినిష్డ్ ఫ్లాట్ నెం.301 (3వ అంతస్తు) మరియు ప్లాటు నెం.73, సర్వే నెం.33, 34 మరియు 35, **"ప్రెడ్జెస్ టవర్స్"**, మేడిపల్లి పట్టణము మరియు మండలములో గల దానిని ఖరీదు చేసుకొని, కొంత డబ్బు విక్రయదారులకు చెల్లించి అమ్మకపు అగ్రిమెంటు వ్రాయించు కొన్నారు.

ఇట్టి విక్రయదారులైన (1) జి. వేణు మాదవ శర్మ మరియు (2) వై.నటరాజు గారలు దివి.29-09-93 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్లాటు నెం.73 మరియు 326 చదరపు గజముల స్థలము మేడిపల్లి గ్రామములో ఉన్న దానిని జి. సక్కుబాయి అను వ్యక్తి ఖరీదు చేసుకొన్న రిజిస్టర్ దస్తావేజు లింక్ దస్తావేజుగా చూపించినారు.ఆ తరువాత ఇట్టి జి.సక్కుబాయి మరణానంతరము ఆమె వారసులైన (1) జి. యాదగిరి, (2) జి. హనుమంతు, (3) జి.శ్రీధర్, (4) సి.సుధాకర్ మరియు (5) జి.ప్రభాకర్ గారలు ఇట్టి ప్లాటు నెం.73 లోని 326 గజముల స్థలమును శ్రీమతి బి.శ్రీదేవి గారికి దివి.12-05-1998 నాడు రిజిస్టరు చేసి ప్లాటు ఖబ్జా శ్రీదేవి గారికి అప్పగించినారు. కాని జి. సక్కుబాయి డెత్ సర్టిఫికెట్ గాని లీగల్ హైర్ సర్టిఫికెట్ గాని, జి.యాదగిరి మరియు ఇతరులు శ్రీదేవి గారికి చూపించలేదు.

ఇందుమూలముగా ప్రజానికానికి తెల్పునదేమనగా, రిజిస్టర్డు దస్తావేజు తేది.12-05-1998 నాడు జి.యాదగిరి మరియు ఇతరులు బి.శ్రీదేవిగారికి చేసిన రిజిస్టర్ దస్తావేజు విషయములో ఎవరికైనా ఏమైనా ఆక్షేపణ గాని అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా నాకు వారము రోజులలో తెల్పవలెను.

ఈ వారము రోజులలో మాకు ఎట్టి అభ్యంతరాలు రానిచో, మా క్లయింటు జిడిగం సౌమ్య గారు విక్రయదారులైన జి. వేణు మాదవ శర్మ, జి.నటరాజ్ గారలకు మిగితా అమ్మకపు ప్రతిఫలము డబ్బులు చెల్లించి ఫ్లాట్ నెం.301 ను రిజిస్టరు చేసుకోగలదు. మా క్లయింటు జిడిగం సౌమ్య గారు, ఎ.పి.గ్రామీణ వికాస్ ఉద్యోగిగా ఫ్లాట్ కొనుటకు ఇట్టి బ్యాంకు నుండి అప్పు తీసుకొనే అధికారము కలదు.

కావున ఇట్టి నోటీసు ఇవ్వనైనది.

ఇట్లు
అక్కినేపల్లి సంపత్ కుమార్
అడ్వకేట్, భువనగిరి
ఇంటి నెం.3-1-51, ఇస్లాంపుర
భువనగిరి, (508 116)
యాదాద్రి భువనగిరి జిల్లా
CELL: 9849209858

28/12/2024
భువనగిరి